# యురేకా!

పి. ప్రమీలాదేవి



బస్‌స్టాండులో అనంతపూరు నుండి హైదరాబాదుకు వెళ్ళే బస్సు కదలడానికి సిద్ధంగా వుంది. అఫీషియల్ డ్యూటీమీద అనంతపూరుకు వచ్చాను నేను. వచ్చినపని పిసమెత్తు కూడా ముందుకు కదలలేదు. మాటు వేసిన వేటగాడికి ఏ జంతువూ దొరక కుండా, వేట ముగించాల్సివస్తే ఎలా వుంటుందో, నాక్కూడా అంతే విసుగ్గా వుంది. వారం రోజుల శ్రమా వ్యర్థమయింది.

శ్యామలనూ, పాపనూ విడిచి వారం అయిపోయింది. ఎప్పుడెప్పుడు వెళ్ళి వాళ్ళను చూద్దామా అని వుంది.

కదలబోతుండగా, ఎలాగోలా సందు చేసుకుని బస్ ఎక్కేశాను. టికెట్‌ను ముందే బుక్ చేసుకోవడం వల్ల ఇబ్బందేమి లేకపోయింది. ఇప్పట్లో బస్సే కాని, రైలేగాని, ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళాలన్నా, 'రిజర్వేషను' లేకపోతే ఇహ ఆ చావు పగవాడికి కూడా వద్దనిపిస్తుంది.

రాత్రి అవడంవల్ల బస్‌లో డిమ్‌లైట్లు వేశారు. ఆ మసకలైట్ల వెలుతురులో రాత్రి పూట బస్సు ప్రయాణం నాకెంతో ఇష్టం. పగటిపూట ప్రయాణంలోలాగా ఎటువంటి చికాకులూ వుండవు. పక్క సీట్ల వాళ్ళ కాలక్షేపానికి వాళ వాగుడుతో మన ప్రాణాలు తీయరు. హాయిగా మన లోకంలో మనం వుండవచ్చు. కాని నా ప్రక్కన కూర్చున్న నడివయసాయన గురక ప్రాణాంతకంగా వుండి, నాకు కంటిమీద కునుకు రాకుండా చేసింది.

నేను వచ్చినపని నా బుర్రను పురుగులా తొలుస్తోంది; 'మత్తు పదార్థాలు' పదేళ్ళ క్రితం అన్నింటా ముందంజ వేసిన గొప్ప దేశాల సమస్య అయితే, ఇప్పుడు ఆ సమస్య ఇండియాలో కూడా అంటు వ్యాధిలా వ్యాపించిపోయింది.

మత్తు పదార్థాలకు అలవాటు పడినవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. వాటికి లోబడి ఎందరు యువకులు చెడిపోతున్నారో లెక్కలు తీయడం నాపని కాదుకాని, వాటిని ఒకచోట నుండి మరొక చోటుకు దొంగ రవాణా చేసే 'నార్కొటిక్ స్మగులర్స్'ని పట్టుకోవడం నా పని. సి. బి. ఐ. లో చాలా చాకచక్యంగా పనులు చేయగలవనే పేరు నాకుంది. అందువల్లనే భార్యాబిడ్డల నొదిలి 'నార్కొటిక్స్' వేటలో పడాల్సి వచ్చింది.

ఇండియాలో ఓపియమ్‌ను లీగల్‌గా 'మెడికల్' పర్పస్‌కు తయారు చేస్తున్నారుగాని హాషిష్, మార్ఫిన్, హెరాయిన్, మార్జిహయానా వంటి మత్తు పదార్థాలన్నీ ఒక దేశం నుండి, మరొక దేశానికి దొంగ రవాణా చేయడానికి ఇండియా మంచి రహదారి అయింది.

'ది గోల్డెన్ ట్రయాంగిల్' అనబడే బర్మా, లావోస్, థాయిలాండు దేశాల నుండి, నేపాలు మీదుగా, ఢిల్లీ నగరానికి కిలోలకొద్దీ మత్తుపదార్థం దిగుమతి అవుతోంది. 'ది గోల్డెన్ క్రిసెంట్' అనబడే ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తానుండి ఇండియాకు చేరే మత్తుపదార్థాలు కూడా తక్కువేంకాదు. సాలీనా, కొన్ని కోట్ల రూపాయల ఖరీదుచేసే ఈ మత్తు పదార్థాలు ఢిల్లీనుండి యూరప్పు, ఆసియాదేశాలకీ, సౌది అరేబియా, గల్ఫ్ కంట్రీలకీ మూడో కంటికి తెలియకుండా దిగుమతి అయిపోతున్నాయి.


రాను రాను ఈ దొంగ రవాణాలో మూర్పిడికి కీలకస్థానం ఇండియా అయి కూర్చుంది. మన గవర్నమెంటు సాలీనా ఐదుకోట్ల రూపాయలను ఈ మత్తు పదా


**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం**

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యంపొందలేనివారికి హెర్నియా, చర్మవ్యాధులకు పోష్టుద్వారా వరిబీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం(దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర,స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

**డా॥ దేవర**

3/1 బ్రాడీపేట, గుంటూరు. (A.P.)




## యురేకా !

ర్నాల ఎదుర్కొనడానికి ఖర్చు పెడుతున్నా, ఫలితం చాలా తక్కువగా వుంది. ఇందుకు మన రాజ్యాంగంలోగల లొసుగులను మెచ్చుకోవాలి. ఇరాను, సౌత్ ఈస్ట్ ఏషియాలో మత్తు పదార్థాల రవాణాను క్షమించరాని నేరం కింద భావించి, దానికి మరణదండనే సరైన శిక్షగా నిర్ణయిస్తే, ఇండియాలో మేము రాత్రనకా, పగలనకా తిరిగి నానాగడ్డి కరిచి పట్టుకున్న నేరస్థులని 'ఆరునెలల జైలు, మూడువేలు జరిమానా' అంటూ వారిని ''మళ్ళీ మళ్ళీ దొంగరవాణాలు చేయండర్రా, ప్రపంచాన్ని మత్తులో ముంచెయ్యండర్రా'' అంటూ మన గవర్నమెంటు ఝుమ్మని వదిలేస్తోంది. దాదాపు మూడుకిలోల మత్తు పదార్థం ఖరీదు విదేశాలలో ఒక కోటి రూపాయలు. ఈ మత్తు పదార్థాలను పై దేశాలకు చేరవేస్తే, వాళ్ళు సంపాదించగల్గే కోట్ల రూపాయలలో, పట్టుబడితే మన ప్రభుత్వం వేసే జరిమానా ఏపాటి ?

అందుకే ఒక్కోసారి ఈ బుద్ధిలేని పద్ధతుల క్రింద పనిచేసేకన్న, ఏ పల్లెటూరో పోయి సేద్యం దున్నుకు బతకడం మేలనిపిస్తుంది.

ఈ మత్తుమందు రవాణాలకు ఏ చోటని వెదకడం ? ఎక్కడని చూడటం ? 'ఇందు గలదందు లేదని సందేహము వలదు' లాగా కాలికి వేసుకునే బూట్లలో, గిటారు వాయిద్యాలలో, అప్పుడప్పుడు టిఫెను కారేజిలలో, కొండొకచో ఫారిన్‌కు పంపబడే లావుపాటి బైండింగ్ పుస్తకాల అట్టలలో ఒకచోట అనేది లేదు. ఒకసారి ఇండియా నుండి ఎగుమతి అవుతున్న జీడిమామిడి పండును, పాకెట్ నుండి తీసి యథాలాపంగా తుంచి చూస్తే, దాని లోపల నిండా హాషిష్ దర్శనమిచ్చింది. ఇంత తెలిసిన మేమే ఆశ్చర్యపోయాం దాన్ని చూసి.

ఈ గాడిద చాకిరీ అంతా చేసి, అసలు దొంగల్ని ఆరునెలల శిక్షతో వదిలేశారని విన్నప్పుడు ఒక్కోసారి ఆవేశంతో, ఈ పోలీసు ఆఫీసరయ్యేబదులు, నేనే ఆ దొంగ వెధవనయి వుంటే ఈ పాట్లు వుండవు గదా అనిపిస్తుంటుంది. ఈ దేశంలో దొంగలకు దోపిడీదారులకు వున్నవిలువ కష్టపడి పనిచేసేవారికి, నిజాయితీపరులకీ లేదుగదా !?

## జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



### జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ. తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే. ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

### జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

### కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



**కోల్డరిన్**

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-272 TL


# యురేకా!

ఏక్కడో ఢిల్లీలో రవాణాలేమోగాని వాటి ప్రభావం సౌత్‌లో కూడా పడింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ మధ్య విరివిగా, చిల్లర చిల్లరగా ఈ మత్తు పదార్థాలు దొరకడం, అమ్మేవారు చాలా అరుదుగా పట్టుబడటం జరుగుతోంది. హైదరాబాదులో అయితే సరేసరి. కొందరు యువకులు బాగానే వీటికి అలవాటు పడుతున్నారు అతి చిన్న పాన్ షాపులో కూడా ఇవి సిగరెట్లు గానూ, చిన్న చిన్న మాత్రలుగానూ అమ్ముతున్నారు. కాని మేము గమనించి పట్టుకోబోతే- అంతా హుష్ కాకీ. అమ్మేవారూ దొరకరు, కొనేవారూ దొరకరు - అంతా గప్‌చిప్.

హైదరాబాదు నుండి కర్నూలు, కడప, అనంతపూరుకు రవాణా జరుగుతున్నట్లు వార్తలు అందాయి. దాని వెనక వున్న మనుషులు చిన్నముఠానో, పెద్దముఠానో, పరపతి కల్గినవారో, లేనివారో తెలిసి చావడం లేదు.

ఇంటర్నేషనల్ లెవల్‌లో జరిగే అక్రమ రవాణాల వెనక కోట్లాధికారులే వున్నారు. పట్టుబడిన తమ అనుచరులను అంతమొందించడం కూడా వారికి చాలా సులువైన పనే. విదేశాలలో లానే ఈ మధ్య మన దేశంలో కూడా 'డ్రగ్ రాకెట్స్'లో పనిచేసేవారిని హత్య చేయడం సామాన్యం అయిపోయింది.

రాయలసీమ ప్రాంతంలో ఇటువంటి రాకెట్‌లో పనిచేసేవారి ఆచూకి తీయడమే, నా అనంతపూరు ప్రయాణానికి కారణం.

బస్ డ్రైవర్ సడన్ బ్రేకు వేయడంతో నా ఆలోచనలకు కూడా బ్రేకు పడింది. తోచీ తోచక చూట్టూ వారిని పరిశీలిస్తున్నాను. నా ప్రక్క వరుస సీటులో దాదాపు పాతికేళ్ళ జవ్వని కూర్చుని వుంది. ఆమెకూడా నాలాగే నిద్రపోవటంలేదు. భావి జీవితాన్ని గురించి కలలు కంటోందో ఏమోమరి! ఆ డిమ్ లైట్ల వెలుగులో, చాలా నాజూకుగా అప్సరసలా వుంది. బస్ ఎక్కగానే ఆమె కంఠం వినే భాగ్యం కూడా కలిగింది. నాకు ప్రక్కనున్న లావుపాటి పిన్నిగారి యక్ష ప్రశ్నలకూ జవాబులు చెబుతోంది. ఆ యక్ష ప్రశ్నలలోనే ఆమెకు పెళ్ళి కాలేదనీ, హైదరాబాదులో ఉద్యోగం చేస్తోందనీ అర్థం అయింది నాకు.

ప్చ్! నాకు దిగులేసింది. ఏంతయినా మగ

బుద్ధి! నాకేగనుక పెళ్ళి కాకుండా వుంటే ఆ అమ్మాయితో కొంత ఫ్రెండ్‌షిప్ అయ్యేది కదా హైదరాబాదులో, అనుకున్నాను. ఇప్పుడలాంటి ఆలోచన రావడం తప్పేకాదు, పాపం కూడాను. నేనో పాపకు తండ్రిని కూడా అయ్యాను. నా ఆలోచనకు నాకే నవ్వొచ్చింది.

అలా ఆమెను చూస్తుంటే నాలేళ్ళ క్రితం బస్ ప్రయాణం అనుకోకుండా గుర్తొచ్చింది. ఆరోజు కూడా బస్ ప్రయాణంలో ఇలానే ఒక కలకంఠి తారసపడింది. అదృష్టం కొద్దీ ఆమెదీ నా ప్రక్కసీటే. అప్పుడు నాకే నీతిసూత్రాలూ అడ్డులేవు. అప్పట్లో నేను ఉద్యోగం, సద్యోగం లేని బ్రహ్మచారి గాడిని. ఉద్యోగం వేటలో ఏదో ఇంటర్వ్యూ కోసం అనంతపురం వెళ్ళాల్సి వచ్చింది. ఆమెతో కబుర్లు, నవ్వుల కలబోతలు, నాకా ప్రయాణం చేసినట్లే లేదు ఆమె నవ్వినపుడు తళుక్కుమనే పలువరసలో అందాన్ని చూసేందుకు, పెదవి విరుపులో మెరుపుకు మైమరచేందుకు కేతిగాడిలా ఎన్నెన్ని వేషాలు వేశానో; ఎన్నెన్ని జోకులు జోకానో. ఏమిటో ఆ వయసుకది పిచ్చి. ఇప్పుడు తల్చుకుంటే నవ్వొస్తోంది.

ఆమె పేరు గుర్తులేదు. రమోలానో, నీలానో. మొత్తానికి మూడక్షరాలే. కర్నూలులో బస్ ఆగగానే, అక్కడ తనకేదో పనుందని, నన్ను సాయం రమ్మని కోరింది. మా బస్సు అరగంటపైనే ఆగుతుంది. అంచేత, కాలక్షేపంగా కూడా వుంటుందని పెద్ద మొగధీరుడిలా ఆమెకు ఎస్కార్ట్ వెళ్ళాను. నా కిప్పటికీ ఆ ఇల్లు బాగా జ్ఞాపకం. అలా కొండారెడ్డి బురుజుమీదుగా మెయిన్‌రోడ్డు మీదనుంచి కుడిచేతివేపు తిరిగితే, ఆ ప్రక్కనున్న ఏదో చిన్న సందులో చివరి ఇల్లు.

అర్ధరాత్రి ... రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. నా ప్రక్కన ఎవరో తెలియని ఆమె, ఆమె ప్రక్కనే నేను కలిసి నడవడంలో, ఆ చీకట్లో, ఆ తెలియని వూళ్ళో, ఆ థ్రిల్ అనుభవించవలసిందేకాని, చెప్పేందుకు భాషలేదు.

మేం వెళ్ళి ఇంటిముందు ఆగాక, ఆమె తలుపు తట్టగానే ఒకతను వచ్చి తలుపు తీశాడు నా వంక అదోలా చూడడంతో నేను బయటే నిలబడ్డాను. ఆమె లోపలికి వెళ్ళి హాండుబాగు తెరవడం, అతను ఇచ్చిన నోట్ల కట్టలను బాగ్‌లో వేసుకోవటం నాకు బయట నుండి స్పష్టంగా కన్పించింది.

బయట నుంచుని యథాలాపంగా నేమ్ ప్లేటు చదివాను. 'మృత్యుంజయరావు, మెడికల్ రిప్రజంటేటివ్' అని వుంది. అతనితో ఆ అర్ధరాత్రి ప్రయాణంలో ఆమెకేం పనో? మనిషి చూస్తే చదువు – సంస్కారం వున్నదానిలా వుంది. అల్లరి చిల్లరి మనిషనుకోవడానికి మనసు ఒప్పలేదు. పాత బాకీ వసూలా? లేక అవసరానికి తెలిసిన వారి వద్ద అప్పా? అతను ఆమెకు బంధువా? స్నేహితుడా?


కొన్ని గంటలపాటి పరిచయంతోనే, ఏది అడగటానికైనా, సభ్యత అడ్డునచ్చింది. ఆమె మటుకు వెళ్ళేటప్పుడు ఎలా చిరునవ్వులు వెదజల్లిందో, గలగల పారే సెలఏరులా ఎలా మాట్లాడిందో, అలానే వుంది. ఆమె తీసుకొన్న నోట్లకట్టల గురించి ఏమైనా చెప్తుందేమో అని చూశాను. వూహూ. ఆమె స్వవిషయాలు నాతో చర్చించాల్సిన అవసరం ఆమెకు లేకపోవడం న్యాయమే. మొత్తానికి వచ్చేటప్పుడు అర్థంలేని సందేహాలు, అర్థంకాని కుతూహలం నా మెదడుని తొలిచేశాయి. ఆమెతో నా పరిచయాన్ని హైదరాబాద్‌కు చేరాక పొడిగించాలనుకున్నాను. కాని హైదరాబాదు డిపో చేరగానే ఆమె నాకో చిరునవ్వు విసిరేసి, ఓ గుడ్‌బై చెప్పేసి, అటుగా వచ్చిన ఆటో ఎక్కి మాయం అయిపోయింది.

నాకు ఆడపిల్లల్లో ఈ పిరికి మనస్తత్వం చూస్తేనే చిరాకు. ఏ ప్రయాణంలోనో కలసిన అబ్బాయితో స్నేహం చేస్తారు. తీరా, వారు వుండే వూరికి చేరేసరికి, ఎప్పటికీ వెంటపడతారనుకుంటారో ఏమో, మళ్ళీ మొహం చూడక పారిపోతారు కలసి తిరిగితే, ఏ అన్నో, అక్కో చూస్తారని భయం గావున్ను.

బస్ ఒక్క కుదుపుతో ఆగేసరికి, పాత జ్ఞాపకాల నుండి బయట పడ్డాను. బస్సు కర్నూలు డిపోలో ఆగింది; చాయి కుర్రాళ్ళు, సోడాల కుర్రాళ్ళు బస్సును చుట్టుముట్టారు. అర్ధరాత్రయినా, పెళ్ళివారిల్లులా సందడి సందడిగా వుంది డిపో.

ప్రక్కసీటు కలహంస హేండుబాగు నందుకుని వయ్యారంగా బస్సు దిగింది. ఆమె వెనుకే నేనూ దిగాను. కూర్చుని కూర్చుని కాళ్ళు లాగుతున్నాయి ప్రక్కనే ఉన్న పాన్ షాపులో ఫిల్టర్‌టిప్ కొని ఒకటి అంటించి, నా చూపులు కలహంసను వదిలి రానంటుంటే అటే చూస్తూ నిలుచున్నాను. ఆమె చురుగ్గా, చకచక నడుస్తూ మెయిన్‌రోడ్డు మీదుగా కొండారెడ్డి బురుజు వేపు వెళ్తోంది.

పరధ్యానంగా అటే చూస్తున్న నన్ను షాపువాడు అడుగుతున్నాడు–



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి

లోధ్ర

75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.




పేరు, ____________
విలాసము: ____________
____________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్—




పళ్ల డాక్టరు చెబుతున్నారు
పళ్లు, చిగుళ్ల సక్రమ సంరక్షణకోసం
పళ్లను బ్రష్ చేసుకోవడం ఎంత ముఖ్యమో,
చిగుళ్లను మాలిష్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం

ఫోర్‌హాన్స్ డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ వాడండి

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్
కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది

మృదువైన తెల్లని కుచ్చులు మీ చిగుళ్లను మాలిష్ చేస్తాయి

దృఢమైన నీలిరంగు కుచ్చులు మీ పళ్లను శుభ్రపరుస్తాయి



ఫోర్‌హాన్స్
టూత్ బ్రష్
అంటిల్లి పాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్), జూనియర్, బేబీ.


## సేతువు – తీతువు

మృత్యువు
ఈ జన్మకు
పునర్జన్మకు
సేతువు!
ఆత్మీయులకు
అనంత తీతువు
శాస్త్రజ్ఞులకు
ప్రకృతి హేతువు.

— యస్. యస్ రెడ్డి

## యురేకా !

"సార్ ! స్పెషల్ సిగరెట్లు కావాలా ?"

అర్థంగాక నేను అయోమయంగా చూశాను.

"టేబిలెట్లు కూడా వున్నాయి సార్" రహస్యంగా అన్నాడు.

నలిగిపోయిన స్లాకు, నేవీ బ్లూ కలరు షాంటు, ఒడలిపోయిన మొఖం, నా అవతారం చూసి నేనో పోలీసు ఆఫీసరునని వాడు అనుకొని వుండడు పాపం !

అనంతపూరు — హైద్రాబాదు బస్సు. అర్ధరాత్రి ... చురుకైన అమ్మాయి ... కొండా రెడ్డి బురుజు పక్కన ఇల్లు ... మెడికల్ రిప్రజెంటేటివ్ ... నోట్ల కట్టలు, హోండుబాగు, ఆరోజూ ... ఈ రోజూ — యురేకా !

నా బుర్రలో ఫ్లాష్ వెలిగింది.

ఆ నాడు నేను కాలేజి నుండి వచ్చిన మొద్దబ్బాయిని. ఈరోజు, విన్నో విధాలుగా ట్రెయినింగ్ అయి వున్న బాధ్యతగల సి.బి.ఐ. ఆఫీసర్ని.

షాపువాడిదేముంది ? వాడు వంటింటి కుందేలు. అసలు వాళ్లను పట్టుకోవాలి.

చుట్టూ నావేపు వింతగా చూస్తున్న జనాన్ని పట్టించుకోకుండా, మరోక్షణం వ్యర్థం చేయకుండా రోడ్డుమీదకు కొండారెడ్డి బురుజువేపుగా పరుగెత్తాను.